మౌలిక వసతుల కల్పనకు కృషి

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ వీబీనగర్ లక్ష్మమ్మ ఎన్‌క్లేవ్‌లో రూ.51 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులను శనివారం కార్పొరేటర్ రాజ్‌జితేంద్రనాథ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని అన్ని కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్నామన్నారు. సందీప్‌రెడ్డి, రాజేశం, భవానీప్రసాద్, కిషన్‌గౌడ్, తివారీ, అక్షయ్‌కుమార్, రాఘవరెడ్డి, రాజిరెడ్డి, సునీల్‌రెడ్డి, రమణ,సంతోష్‌రెడ్డి, అస్లామ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సురేందర్‌రెడ్డి, శ్రీశైలం, మల్లికార్జున్, లడ్డు, ఆనంద్, రమేష్, వెంకటేష్‌గౌడ్, శ్రీను, నర్సింగ్ తదితరులున్నారు.

విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించాలి

అల్వాల్: పదో తరగతి ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించిన అల్వాల్ త్రివేణి పాఠశాల విద్యార్థులను శనివారం మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి కలిసి అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. త్రివేణి పాఠశాల విద్యార్థులు అల్వాల్ మండలంలో టాప్‌గా నిలిచి రాష్ట్రస్థాయిలో అత్యధిక మార్కులు సాధించడం అభినందనీయమన్నారు. విద్యార్థులు మరిన్ని విజయాలు సాధించి భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. స్కూల్ సీఎస్‌వో సుబ్బారావు, సీఆర్‌వో వెంకట్రావు, ప్రిన్సిపాల్ శ్రీసుధ, పంకజ్‌కుమార్ తదితరులున్నారు.

రిహాబిలిటేషన్ సీజ్ !

మేడిపల్లి: పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధి పర్వతాపూర్‌లోని శ్రద్ధ రిహాబిలిటేషన్ సెంటర్లో ఓ వ్యక్తి మృతి చెందిన ఘటనపై స్పందించిన డీఎంహెచ్‌వో డాక్టర్ ఉమాగౌరి, జిల్లా మహిళాభివృద్ధి, బాలల సంక్షేమశాఖకు చెందిన అధికారుల బృందం శనివారం రిహాబిలిటేషన్ సెంటర్‌లో తనిఖీలు నిర్వహించారు. ఎలాంటి అనుమతులు, డాక్టర్లు, నర్సులు లేకుండా అనధికారికంగా నిర్వహిస్తున్నారని, 7మంది రోగులకు అర్హతలేని వ్యక్తులతో చికిత్స జరుపుతున్నట్లు గుర్తించామన్నారు. అనుమతులు లేకుండా నడుపుతున్న రిహాబిలిటేషన్ సెంటర్లపై తనిఖీలు నిర్వహించి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని అధికారులు స్పష్టం చేశారు.

ప్రభుత్వం నిర్లక్ష్యం వల్లే కారిడార్ పనుల్లో జాప్యం

ఉప్పల్: ఉప్పల్ ఎలివేటెడ్ కారిడార్ పనుల జాప్యాన్ని నిరసిస్తూ బీజేపీ మాజీ ఎమ్మెల్యే ఎన్‌విఎస్ఎస్ ప్రభాకర్ ఆధ్వర్యంలో శనివారం ఉప్పల్‌లో నిరసన చేపట్టారు. ఉప్పల్ మహంకాళి దేవాలయం నుంచి ఉప్పల్ బస్టాండ్ వరకు బీజేపీ శ్రేణులతో కలిసి భారీ ర్యాలీ చేపట్టారు. మే 5న కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ హైదరాబాద్‌కు రానున్నారని ప్రభుత్వం నిర్లక్ష్యంపై ఒత్తిడి తీసుకొచ్చి ఎలివేటెడ్ కారిడార్ పనులను వేగవంతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్పొరేటర్లు బండారి శ్రీవాణి, స్థానిక నేతలు కృష్ణ, శ్రీనివాసశర్మ, బాలచందర్, రమేష్, దేవేందర్ రెడ్డి, బాలరాజు పాల్గొన్నారు.

నూతన పద్ధతులతో దోమల నివారణ !

మల్కాజిగిరి: దోమల నివారణకు జీహెచ్ఎంసీ నూతన పద్ధతులను ప్రయోగాత్మకంగా పరిశీలించిందని మల్కాజిగిరి కార్పొరేటర్ శ్రవణ్ అన్నారు. ఆయన మాట్లాడుతూ.. నూతనంగా కోల్డ్ ఫాగింగ్ పద్ధతిని ఉపయోగించారన్నారు. 'ఎన్వ్యు' అనే సంస్థ గతంలో ఉపయోగించే కెమికల్ ఫాగింగ్ లేకుండా నేరుగా దోమలపైనే ఫాగింగ్ చేసేలా రూపొందించిందన్నారు. వారం రోజుల పాటు పరిశీలించి ఎంటమాలజీ విభాగం జీహెచ్ఎంసీ కమిషనర్‌కు పూర్తి నివేదికను అందజేస్తుందన్నారు. చీఫ్ జోనల్ ఎంటమాలజిస్ట్ దుర్గాప్రసాద్, ఏఈ వనజ, సిబ్బంది నజీర్, వెంకటేష్ పాల్గొన్నారు.

అకాల వర్షం.. కాలనీలు జలమయం



చక్రిపురం నుంచి ఈసీఐఎల్ మార్గంలో..

గౌతంనగర్: అకాల వర్షానికి గౌతంనగర్ డివిజన్ పరిధిలోని పలు ప్రాంతాలు జలమయమయ్యాయి. డివిజన్ పరిధిలోని మిర్జాలగూడ, వెంకటాద్రినగర్, రాజానగర్, రాజ శ్రీనివాసనగర్ తదితర ప్రాంతాల్లో రోడ్లపై వర్షపు నీరు ఇళ్ల ముందు నిలవడంతో ఆయా కాలనీవాసులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు.

కుషాయిగూడ: కుషాయిగూడ, ఈసీఐఎల్, చర్లపల్లి ప్రాంతాల్లో శనివారం సాయంత్రం సమయంలో ఉరుములు, మెరుపులతో కూడి వడగళ్ల వర్షంతో రోడ్లు జలయమమయ్యాయి. అప్పటి వరకు ఉక్కపోతతో సతమతమైన జనం వడగళ్ల వర్షంతో చల్లటి ఆహ్లాదకరమైన వాతవరణంతో సేదతీరారు. రోడ్లన్నీ వరద నీటితో నిండి చెరువులను తలపించాయి. ఈ క్రమంలో ట్రాఫిక్‌జామ్‌తో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. సాయినగర్ కమాన్ వద్ద పెద్ద ఎత్తున వరదనీరు చేరడంతో కాలనీలకు రాకపోకలు నిలిచిపోయాయి.



గౌతంనగర్ డివిజన్ పరిధిలో..

రూ.27కోట్లతో నల్ల చెరువు అభివృద్ధి



ఉప్పల్: నల్ల చెరువు సుందరీకరణ పనులను శనివారం ఉప్పల్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ మందుముల పరమేశ్వర్‌రెడ్డి కార్పొరేటర్ రజిత అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. రూ.27కోట్లతో నల్లచెరువు రూపురేఖలను మార్చుతున్నట్లు తెలిపారు. అన్ని రకాల వసతులతో మినీ ట్యాంక్‌బండ్ మాదిరి నల్ల చెరువును తీర్చిదిద్దనున్నట్లు పేర్కొన్నారు. ఇప్పటికే పనులు యుద్ధ ప్రాతిపదికన నడుస్తున్నాయన్నారు. మొదటి దశలో చెరువులోని మురుగును తొలగించి పూడికతీత పనులు ప్రారంభిస్తామన్నారు. దీనితోపాటు ఎఫ్‌టీఎల్ పరిరక్షణ, తూము ఏర్పాటు తదితర పనులను ప్రారంభించనున్నట్లు తెలిపారు. హైడ్రా డీఈ నాగరాజు, ఏఈ సత్యబాబు స్థానిక నేతలు తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం



మల్లాపూర్: మల్లాపూర్ డివిజన్ ఎస్వీనగర్ వీధి నెంబర్ 1లో నివసించే కోటేశ్వరరావు అలియాస్ కోటేష్ నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో ఎలక్ట్రికల్ పరికరాలు, ఫర్నిచర్ వస్తువులు దగ్ధం కాగా.. ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. విషయం తెలసుకున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నెమలి అనిల్‌కుమార్ ఘటనా స్థలానికి చేరుకుని బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. ప్రభుత్వం నుంచి ఆర్థికసాయం అందేలా చూస్తానని హామీ ఇచ్చారు.

బాలికపై లైంగిక దాడి..

ఇద్దరు నిందితులపై పోక్సో కేసు, అరెస్ట్

అల్వాల్: ఓ బాలికపై అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు వ్యక్తులపై అల్వాల్ పోలీసులు పోక్సో కింద కేసు నమోదు చేశారు. అల్వాల్ ఎస్‌హెచ్‌వో రాహుల్‌దేవ్ తెలిపిన వివరాల ప్రకారం.. కానాజీగూడకు చెందిన సమీర్ (19) బైక్ మెకానిక్, కార్ఖానాకు చెందిన జావేద్ (26) స్నేహితులు. ఓ వివాహ వేడుకలో సమీర్‌కు ఓ మైనర్ పరిచయమైంది. ఆమెతో చాటింగ్ చేస్తూ.. దగ్గరవ్వడంతో ఈ అవకాశాన్ని అదనుగా తీసుకుని అత్యాచారానికి పాల్పడ్డారు. విషయం తెలుసుకున్న జావేద్ ఆ మైనర్‌ను భయపెట్టి ఆమెపై అఘాయిత్యానికి పాల్పడ్డాడు. దీంతో బాలిక తల్లిదండ్రులు శనివారం అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. నిందితులపై పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి నిందితులను అదుపులోకి తీసుకున్నారు.

మహిళ అదృశ్యం



శ్రీలత (ఫైల్)

అల్వాల్: మహిళ అదృశ్యమైన ఘటన నేరెడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆర్‌కేపురం ఆఫీసర్స్ కాలనీకి చెందిన మధు సురేష్‌కుమార్, భార్య మధుశ్రీలత (47) కుటుంబసభ్యులతో కలిసి ఉంటున్నారు. భార్యాభర్తలకు కుటుంబం విషయంలో తరచూ గొడవలు జరుగుతుండేవి. ఈనెల 2న మధ్యాహ్నం సురేష్ నిద్రలేచి చూసేసరికి తన భార్య శ్రీలత కనిపించలేదు. బంధువులు, తెలిసిన చోట వెతికినా ఆచూకీ లభించకపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు వారు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

మల్లాపూర్: విద్యుత్ ఫీడర్ల మరమ్మత్తుల కారణంగా 33/11 కేవీ నాచారం సబ్‌స్టేషన్ 11కేవీ చందమామ ఫీడర్ పరిధిలో ఆదివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు చందమామ ప్రెస్‌లైన్, రోడ్డు నెంబర్-9,10 (పార్ట్),ఐడీఏ నాచారం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ అధికారులు తెలిపారు.

విద్యుత్ వైర్లపై కూలిన చెట్ల కొమ్మలు

నిలిచిపోయిన విద్యుత్ సరఫరా

రామంతాపూర్ : విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని ప్రగతినగర్ ఆర్టీసీకాలనీ తదితర ప్రాంతాల్లో శనివారం సాయంత్రం కురిసిన గాలివానతో చెట్లు కూలిపోయి విద్యుత్ వైర్లపై పడటంతో చాలాసేపు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

మల్లాపూర్: డివిజన్ అశోక్‌నగర్ బస్తీ వాసుల వినతి మేరకు శనివారం జల మండలి ఏఈ వేణుగోపాల్ పర్యటించారు. అశోక్‌నగర్‌లోని పలు వీధుల్లో డ్రైనేజీ సమస్య తీవ్రంగా ఉందని కాలనీవాసులు తెలిపారు. త్వరలోనే అధికారుల దృష్టికి తీసుకెళ్లి డ్రైనేజీ సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. శ్రీనివాస్‌రెడ్డి, సంపత్‌గౌడ్, జోష్ తదితరులు పాల్గొన్నారు.

రైల్వే ప్రయాణికులకు ప్రత్యేక బస్సులు



డిపో మేనేజర్ కవిత

బోడుప్పల్: చెంగిచర్ల డిపో నుంచి చర్లపల్లి రైల్వేస్టేషన్‌కు ప్రత్యేక బస్సులను నడుపుతున్నట్లు డిపో మేనేజర్ కవిత వెల్లడించారు. శనివారం ఆమె మాట్లాడుతూ.. ప్రతి రోజూ ఉదయం 4.20 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు ప్రతీ 10నిమిషాలకు ఒక బస్సును నడుపుతున్నామన్నారు.చర్లపల్లి నుంచి సికింద్రాబాద్‌కు వయా మల్లాపూర్, హబ్సిగూడ మీదుగా 250సి బస్సును నడుపుతున్నట్లు వివరించారు. చర్లపల్లి రైల్వే స్టేషన్ నుంచి ఉప్పల్ మీదుగా చార్మినార్‌కు వెళ్లే రూట్‌కు 71ఏ ను ఉదయం 5.20 నుంచి రాత్రి 8.40 వరకు ప్రతి 20 నిమిషాలకు బస్సును నడుపుతున్నట్లు పేర్కొన్నారు. పటాన్‌చెరువుకు ఉదయం 4.25 గంటల నుంచి రాత్రి 9.50 వరకు ప్రతి 30 నిమిషాలకు ఓ బస్సు, చర్లపల్లి నుంచి ఈసీఐఎల్ మీదుగా సికింద్రాబాద్‌కు రూట్ నెంబరు 18 హెచ్ ఉదయం 4.30 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ప్రతి 10 నిమిషాలకు ఓ బస్సు నడుపుతున్నామన్నారు. చర్లపల్లి నుంచి ఉప్పల్, ఎల్‌బీనగర్ మీదుగా మెహదీపట్నంకు ఉదయం 3.30 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు, అలాగే హిమాయత్‌నగర్‌కు, బోరబండ వైపు బస్సులు నడుపుతున్నామన్నారు. ప్రయాణికులు ఆర్టీసీ బస్సు సేవలను వినియోగించుకోవాలని ఆమె సూచించారు.

ఎంపీ ఈటలను కలిసిన కుంభమేళా బాధిత కుటుంబాలు



బాధితులతో మాట్లాడుతున్న ఎంపీ ఈటల రాజేందర్

కుషాయిగూడ: ప్రయాగ్‌రాజ్ కుంభమేళాకు వెళ్లి తిరిగి వస్తుండగా.. రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్ అన్నారు. ఈ ఘటన జరిగి మూడు నెలలు కావస్తున్నా బాధితులకు ఎలాంటి సాయం అందకపోవడంతో బీజేపీ మీర్‌పేట్-హెచ్‌బీకాలనీ డివిజన్ పార్టీ అధ్యక్షుడు మునుగంటి రాంప్రదీప్ బాధిత కుటుంబాలతో కలిసి ఎంపీని కలిశారు. సానుకూలంగా స్పందించిన ఆయన మధ్యప్రదేశ్ రాష్ట్ర ప్రిన్సిపల్ సెక్రటరీ నరహరితో ఫోన్‌లో మాట్లాడారు. కుంభమేళా మృతుల కుటుంబాలకు అందాల్సిన సాయంపై ఆరా తీశారు. బాధిత కుటుంబాలకు తగినసాయం అందజేసి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. మృతుడు ఆనంద్ భార్యకు జీహెచ్ఎంసీలో అవుట్ సోర్సింగ్‌లో ఉద్యోగం కల్పించాలని ఎల్‌బీనగర్ జోనల్ కమిషనర్ కేశవ్‌పాటిల్‌తో మాట్లాడారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటానని ఎంపీ వారికి హామీ ఇచ్చారు. పరిహారం అందేలా చూడటంతో పాటుగా ప్రాణాలు కోల్పోయిన వారి పిల్లల చదువులకు సంబంధించి ఏర్పాట్లు చేస్తానని భరోసా కల్పించారు.

ఎమ్మెల్యే పర్యటన



ఆర్‌కేనగర్ వద్ద ప్రత్యేక లైన్‌ను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే



ఆర్‌యూబీ స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి, రైల్వే అధికారులు

అల్వాల్: మచ్చబొల్లారం డివిజన్ జనప్రియ వద్ద నిర్మించనున్న అదనపు ఆర్‌యూబీ నిర్మాణం కోసం స్థలాన్ని శనివారం ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అధికారులతో కలిసి పరిశీలించారు. ఆర్‌యూబీ పనులను జూలైలో ప్రారంభించనున్నట్లు రైల్వే అధికారులు తెలిపారు. బొల్లారం రైల్వేబజార్ వద్ద గత కొత్త బస్తీ సమీపంలో రైల్వే టన్నెల్ నీరు వెళ్లే మార్గం ఇరుకుగా ఉందని, వర్షాకాలంలో నీటిప్రవాహం అధికంగా ఉండటంతో లోతట్టు ప్రాంతాల్లోని ఇళ్లలోకి నీరు చేరడంతో స్థానికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. రైల్వే టన్నెల్ మార్గాన్ని విస్తరించాలని, రైల్వే ఉన్నతాధికారులకు సమస్యను వివరించారు. హైదరాబాద్ ఏడీఆర్ఎం రెహమాన్, సీనియర్ డివిజనల్ కమర్షియల్ మేనేజర్ అనిరుధ్‌పవర్, శశాంక్ నామ్దేవ్, అరుణ్‌శర్మ, కమర్షియల్ ఇన్‌స్పెక్టర్లు సురేష్, పవన్, నాగలింగబాబు, బీఆర్ఎస్ నేతలు డోలి రమేష్, అనిల్‌కిషోర్, లక్ష్మణ్‌యాదవ్, శోభన్, పవన్, శరణగిరి, ప్రశాంత్ రెడ్డి, రేవంత్‌రెడ్డి, సురేష్, సులోచన, శ్రీదేవి, రైల్వే అధికారులు, బీఆర్ఎస్ నేతలు, కాలనీవాసులు పాల్గొన్నారు.

గౌతంనగర్: నియోజకవర్గంలో రైల్వే సమస్యలు, ఇతర సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం దయానంద్‌నగర్ స్టేషన్ వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన బుకింగ్‌కౌంటర్, మరో ప్రత్యేక లైన్‌ను అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్‌కేనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు నూతనంగా ఏర్పాటు చేసిన ప్రత్యేకలైన్‌కు ఆర్‌కేనగర్ స్టేషన్‌గా పేరు ఏర్పాటు చేయాలని కోరారు. రాకపోకలు సాగించేందుకు రెండు లైన్లను ఉపయోగించేలా చూడాలన్నారు. స్టేషన్‌కు వచ్చే మార్గం విద్యుత్‌లైన్లు అడ్డుగా ఉన్నాయని, వాటిని తొలగించడానికి తగినచర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యేను కోరారు. ఏడీఆర్ఎం రెహమాన్, కమర్షియల్ మేనేజర్ అనిరుధ్, డీఆర్‌ఈసీసీ సభ్యులు నూర్, మాజీ కార్పొరేటర్ జగదీష్‌గౌడ్ తదితరులున్నారు.